# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 14 జనవరి 2025


## ప్రమాదాలు జరగకుండా మూలమలుపుల వద్ద
# చెట్ల తొలగింపు

- ఎస్సై పోచయ్య



రేగోడు మేజర్ న్యూస్: ప్రమాదాలు జరగకుండా రేగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ లో రోడ్లకు ఇరువైపుల చెట్లను తొలగించినట్లు ఎస్సై పోచయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ సంక్రాంతి, కనుమ పండగ సందర్భంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఓ ప్రకటనలో ఎస్సై తెలిపారు.

# పట్టుబడ్డ పాత నేరస్తులు



మిగతా 2లో

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి: సిపి.అనురాధ

- సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దు
- ఈత సరదా విషాదంగా మారకుండా చూసుకోవాలి
- ఈతకు వెళ్లి తల్లిదండ్రులకు తీరని దుఃఖం మిగిల్చ రాదు
- జలాశయాల వద్ద పెట్రోలింగ్ తో పాటు పటిష్ట బందోబస్తు ఏర్పాటు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలోనీ ప్రాజెక్టులలో, చెరువులలో కుంటలలో, వాగులలో వంకలలో నీళ్లు నిండుగా ఉన్నందున, సరదా కోసం చెరువులు.. బావులకు వాగులు వంకలలో ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలనీ సిపి అనురాధ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని అన్నారు. ఈత నేర్పించాలని ఉద్దేశం ఉంటే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని వెళ్లాలని సూచించారు. ఒంటరిగా మరియు ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని చెప్పారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు.కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపరాదన్నారు. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు వెంబడి తీసుకుని వెళ్లిన పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలన్నారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు.ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల సందర్శనకు వచ్చేవారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని సూచించారు. ప్రతి శనివారం ఆదివారం కూడా ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.

ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# వైకుంఠపురంలో లడ్డూను వేలం పాటలో లడ్డు దక్కించుకున్నా ధర్మపురి దొరవారి ప్రవీణ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : వైకుంఠపురం లో సోమవారం జరిగిన శ్రీ గోదా రంగనాథ కళ్యాణంలో బాగంగా స్వామి వారి లడ్డూను వేలం పాట వేయడం జరిగింది. ధర్మపురి దొరవారి ప్రవీణ్ 2,77,777 రూపాయలకు వైకుంఠపురం కళ్యాణ లడ్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లడ్డు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు
## రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మీరు ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు?

: మాజీ మంత్రి హరీష్ రావు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి మీరు ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు ఎందుకు పడలేదు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను.రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. ఇందులో ఎక్కువ శాతం దళితులు, గిరిజనులు,బీసీలు మాత్రమే ఉన్నారు.దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా? కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయి అని

మిగతా 8లో

# మల్లన్న దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలిసింగరాల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తొగుట ,మేజర్ న్యూస్: సింగరాల మల్లన్న దయతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలనికోరారు.. మండలంలోని జాప్తిలింగారెడ్డి పల్లి లో జరిగిన సింగరాల మల్లన్న జాతరలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి రెండు రోజుల ముందు ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని అన్నారు .మల్లన్న జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు.. ఆలయాన్ని గొప్ప గా అభివృద్ధి చేశారని ఆయన మెచ్చుకున్నారు..ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిలువేరి రాంరెడ్డి.భూపాల్ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.. జాతర కు చుట్టు పక్కన గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. మాజీ సర్పంచ్ చెరుకు



విజయ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి నాయకులు మైపాల్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి,విజయపాల్ రెడ్డి, పంది రాజు ,అనిల్,రాములు,NSUI మండల అధ్యక్షులు ప్రవీణ్,పోచయ్య, షఫీ,సాజిద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్నా ఫోన్ ను బాధితులకు అప్పగించిన సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: వడ్ల అన్నపూర్ణ ,కే సుమన్ అనే వ్యక్తులు సిద్దిపేట పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను మరియు IMEI నంబర్ ను %జజు×=% పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగిందనీ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవ రావు అన్నారు.సోమవారం రోజున ఫోను దొరికిన అతని వద్ద నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన CEIR (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తెలిపారు . కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం





చేసుకోవాలని సూచించారు. ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

# పట్టుబడ్డ పాత నేరస్తులు



కొల్చారం మెగర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో ఇటీవల కొల్చారం లోని శ్రీ రేణుకా మాత ఆలయంలో దొంగలు పడి బంగారు ముక్కుపుడక, నగదు ను దోచుకెళ్లిన ఘటన శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో చోటుచేసుకుంది.ఆలయ మండపంలోకి ప్రవేశించి దొంగలు ఎస్ఎస్ డోర్ ను పగలకొట్టి గుడి ప్రధాన ద్వారం ను ధ్వంసం చేసి హుండీలోని నగదును అమ్మవారి ముక్కుపుడకలను దోచుకెళ్లారు. ఈ దొంగతనం చేసింది పాత నిరస్తులే అని క్లూ టీం సేకరించిన వేలిముద్రల ఆధారాల ప్రకారం దొంగలను పట్టుకోవడం జరిగింది మెదక్ సంబంధించిన జాంగిర్ శ్రీనివాస్ లుగా గుర్తించి వీరిపై గతంలో కూడా కొన్ని కేసులు ఉన్నట్టు కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలియజేశారు వీరిద్దరిపై కేసు నమోదుచేసి కోర్టు కు అప్పగించడం జరిగింది ప్రతి ఒక్కరూ తమ తమ షాపింగ్ బిజినెస్ సముదాయ ప్రాంతాల్లో మరియు గుడి ఆవరణలో సీసీ కెమెరాలు అమర్చి దొంగల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోగలరు అని తెలియజేశారు

# దుబ్బాక ను రెవెన్యూ డివిజన్ గా చేయాలని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు శ్రీకాంత్

## దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక రెవెన్యూ డివిజన్ మంజూరు చేయించాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ వినతిపత్రం అందజేశారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి రెవెన్యూ డివిజన్ తోనే సాధ్యమని అన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం దుబ్బాక కు అన్ని అర్హతలు ఉన్నాయని నియోజకవర్గం కావడంతో పాటు అన్ని నియోజకవర్గ స్థాయి కార్యాలయాలు కలిగిన దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖని సంబంధిత మంత్రులను కలసి దుబ్బాక రెవెన్యూ డివిజన్ మంజూరు కోసం ప్రయత్నం తీవ్రతరం చేయాలని కోరారు. కార్యక్రమంలో డి డి ఎఫ్ ప్రతినిధులు మర్గల రాజేష్ సంతోష్ రాజేష్ అరవింద్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పర్వం తెలుగు జాతికి గర్వం సుప్రసిద్ధ చిత్ర కళాకారులు రుస్తుం

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో సోమవారం రోజున మకర సంక్రాంతి చిత్రాలను ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం,లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు సంస్కృతి సంప్రదాయాల నిలయాలు సమాజాలను కళావంతం చేస్తాయని అన్నారు. సంక్రాంతి ఎవరి హక్కులు వారికి, సక్రమంగా సంక్రమించే నవ్యక్రాంతి మకర సంక్రాంతి. ఈ పండుగకు ఆడపడుచులు అనాదిగా వేస్తున్న రంగు రంగుల ముగ్గులతో, హరిదాసు సంకీర్తనలతో, రుచికర పిండివంటలతో, కొత్త అల్లుళ్ళ మురిపాలతో, పతంగుల కేరింతలతో, జాతర్లలో సంప్రదాయం ఉట్టిపడే ఎడ్లబండి ముస్తాబులతో దూడు బసవన్నల విన్యాసాలతో, సాయంత్రాలు కవిసమ్మేళనాలతో తెలంగాణ సంస్కృతి కలర్ఫుల్ గా తెలుగుజాతి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరుస్తాయని తెలిపారు.ఆనందడోలికల్లో మునిగి తేలుతాయన్నారు. నిరుద్యోగాన్ని అధిగమించి ప్రపంచ నలుమూలల ఐక్యత, శాంతి సామరస్యతను పెంపొందించాలని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం మహమ్మద్ సాధిక్, ఎండి రహీం, తదితరులు పాల్గొని అందరికి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మద్దూర్/ధూళిమిట్ట,మేజర్ న్యూస్ : ధుళిమిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామ జడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో 2009-2010 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 15 సంవత్సరాల తర్వాత అందరూ ఒక తాటిపై కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగ పలకరించుకోవడంతోపాటు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అంతకుముందు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు మెమెంటోలు ప్రధానం చేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మద్దూర్, ధూళిమిట్ట,మండల అధ్యక్షుల ఎన్నిక





మద్దూర్/మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మద్దూర్,ధూళిమిట్ట నూతన మండల అధ్యక్షులుగా గాగిలాపూర్ గ్రామానికి చెందిన మోకు ఉదయ్ రెడ్డి, కొండాపూర్ గ్రామానికి చెందిన కోడం యాదగిరి లు సోమవారం ఎన్నికయ్యారు. బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు కొన్ని సంవత్సరాలుగా పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తమను గుర్తించి తమపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవులు అప్పగించిన జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ చేపట్టే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# గొర్రెల మందపై హైనా దాడి



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో గొర్రెల మందపై ఆదివారం రాత్రి హైనా దాడిలో 17 గొర్రెలు మృత్యువాత చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సంధ్య బోయిన రామచంద్రం అనే గొర్రెల కాపరి రోజు మాదిరిగా గొర్రెలను మేపుకొని వచ్చి తన గొర్రెల పాకలో తొలి ఇంటికి వెళ్లాడు. తిరిగి సోమవారం ఉదయం వచ్చి పశువుల పాకలో చూసేసరికి గొర్రెలు మృత్యువాత పడి కనిపించినట్లు తెలిపారు. దీంతో సుమారు లక్ష ముప్పై వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. గొర్రెలను మేపుకొని జీవనం కొనసాగిస్తున్న తనకు హైనా దాడితో 17 గొర్రెలు మృత్యువాత పడగా తన కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లందని బాధితుడు వాపోయాడు. రాష్ట్ర ప్రభుత్వం తమకు ఆర్థికంగా సహకరించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

# పి.జే.ఆర్ మెమోరియల్ కప్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌కి విశేష స్పందన

-జంట నగరాల నుండి పాల్గొన్న టీములు -విజేతగా నిలిచిన మాసాబ్ ట్యాంక్ సి.సి. టీం

-పి జనార్ధన్ రెడ్డి 77 వ జయంతిని పురస్కరించుకొని విజయారెడ్డి ఏర్పాటు చేసిన డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్








హైదరాబాద్, మేజర్ న్యూస్ : క్రీడలు మనిషికి మరింత ఉత్సాహం అందిస్తాయని, యువత క్రీడలపైన శ్రద్ధ వహించాలని పి.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి పేర్కొన్నారు. కీర్తిశేషులు, సీఎల్పీ నాయకులు పి .జనార్ధన్ రెడ్డి 77 వ జయంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి ప్లేగ్రౌండ్ (శాఖ గ్రౌండ్) ఖైరతాబాద్ లో రెండు రోజుల పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వ పి.జే.ఆర్ మెమోరియల్ కప్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసారు. జంట నగరాల నుండి 66 టీములు పాల్గొనగా విన్నర్ గా మాసాబ్ ట్యాంక్ సి.సి. టీం నిలువగా వారికి పి.జె.ఆర్ ఫౌండేషన్ తరపున 25 వేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీ ని అందజేశారు. రన్నరప్ గా టిల్లు సి.సి సనత్ నగర్ టీం నిలవగా వారికి పదివేల రూపాయల నగదు తో పాటు ట్రోఫీని పి.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి అందజేసారు. కార్యక్రమం లో వివిధ విభాగాలలో ఇతర క్రీడాకారులకు బహుమతులను అందజేసారు. ప్రతి ఏడు యువత ని ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేస్తున్న విజయారెడ్డి ని యువత అభినందించారు.

# సనాతన ధర్మం, రాజ్యాంగం ఒక్కటా, నల్గొండ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బేషరతుగా క్షమాపణ చెప్పలి : పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : సనాతన ధర్మం, బాబాసాహెబ్ రాసిన మానవ హక్కులతో కూడిన రాజ్యాంగం ఒక్కటే అని, ఒక తెలుగు పత్రిక లో వ్యాసం రాసిన మాజీ ఎంపీ, కాషాయపు కొత్తరంగు బూర నర్సయ్య గౌడ్, సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. సనాతన ధర్మం అంటే, భూర, నీవు, నేను భ్రహ్మణ, క్షయత్రి, వైష్యుల కాళ్ళు మొక్కాలి. వాళ్ళు మాత్రమే రాసుకున్న రాజ్యాంగంవారికే సొంత అదే మను ధర్మ శాస్త్రం, దాని ప్రకారం. మీరు,ప్రతీ మహిళ, సతీ సహగమనం పాటించాలి. మనం చదవడానికి వీలే లేదు, మీరు కేవలం కల్లు గీయాలని మీకు తెలుసో లేదో, మేము ఊరిని ఊడ్చాలి. దీనిపేరే మీ బీజేపీ చెబుతూన్న సనాతన ధర్మం. ఈ వరవడి మార్చుకోకపోతే మాలల చేతిలో నీకు కచ్చితంగా శిక్ష ఉంటుందని శ్రీకృష్ణ హెచ్చరించారు. బూర నర్సయ్య మీరు రాసిన వ్యాసం పైన వెంటనే క్షమాపణ చెప్పాలని, కాదు కూడదు అంటే మిమ్మలిని దళితులు అగ్రకుల అహంకారిగా గుర్తిస్తూ అడ్డుకుంటామని హెచ్చరించారు.మేము నేటికీ అంటరాని వ్యక్తులమే, అదే శాస్త్రం ప్రకారం నీవు కూడాఅత్యంత అంటరాని వాడివే నని గుర్తుకు లేదేమో మాజీ ఎంపీ కి అని చురక అంటించారు. అణగారిన వర్గాలు కలెక్టర్ ఐనా, ఐ పి ఎస్, టీచర్, విద్య నేర్పిప్పటికీ కొన్ని సార్లు కాళ్ళు కూడ మొక్కాలి.. దీని పేరే సనాతన ధర్మం. ఈ ధర్మం అత్యంత దుర్మార్గమైనదని, తగుల బెట్టారు బాబాసాహెబ్ అంబేద్కర్.. ఇక పెరియార్ రామస్వామి నాయకర్ ఏకంగా బ్రాహ్మణ మతోన్మాదులు సృష్టించిన దేవుళ్ళ విగ్రహాలపైన బట్టలు కూడా ఉతకా వచ్చు అని బహిరంగ సమావేశంలో చెప్పడమే గాక ఈ నాటికీ తమిళనాడు లో బ్రాహ్మణ భావజాలం కలిగిన పార్టీలను అధికారం లోకి రాకుండా ఒక గొప్ప శాస్త్రీయ రాజకీయ పునాదులు వేశారు. అందుకే అక్కడ శూద్రులు పాలకులుగా మారిపోయారు.ఇక్కడ ప్రధానంగా బీసీ లు అదే బ్రాహ్మణ వాద మనువాద రాజకీయ పార్టీ లకు ఆయుధాలుగా మారి తమ సహోదరులు ఐన ఎస్సి ఎస్టీ ల పైన దాడులు చేస్తూ బజరంగ్ దళ్ అర్ ఎస్ ఎస్ లాంటి దుర్మార్గమైన గ్రూపులో చేరి తమకోసం మొత్తం జీవితం త్యాగం చేసిన ఈ దేశ నిజమైన మహాత్ముడు జ్యోతిరావ్ పూలె ఆయన సహచరి మాత సావిత్రి భాయ్ ని తమకి ముఖ్యంగా హక్కులు కల్పించిన బాబాసాహెబ్ ను మర్చిపోయారు. ఇందులో ప్రధానంగా చదువు లేని యువత ఉన్నారు కొంతమంది చదుకొని ఉద్యోగం చేస్తున్న వాళ్ళు ఉన్నారు. అస్సలు బీసీల కు రిజర్వేషన్ వద్దని ఆనాటి బీపీ మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా ఏ రాజకీయ సంస్థ ఐతే దేశమంతా రథ్ యాత్ర చేసిందో అదే బీజేపీ లోకి నూటికి తొంబై శాతం మంది బీసీ లు మిగిలిన పది శాతం మంది ఎస్సి లు ఎస్టీ లు.రాజకీయ నాయకులు లేదంటే కుల సంఘాల నాయకులు.వెళ్లారు ఇది మతోన్మాదులకు చాలా ఉపయోగం మనువు రాసిన అమానవీయ సిద్ధాంతానికి ఉపయోగం శూద్రులు అతి శూద్రులు మాత్రమే గాక మహిళలు ఆదివాసీ ప్రజలకు అత్యంత ప్రమాదకరం. దీన్ని సమర్థిస్తూ మాజీ తెరాస ఎంపీ నేటి బీజేపీ నాయకులు నల్గొండ బీసీ నాయకులు నర్సయ్య గౌడ్ వ్యాసం రాయడం%ఔ%ఎంత దుర్మార్గమంటే తల్లి పాలు తాగి ఆమె రొమ్ము ను కోసి కిలో చొప్పున అమ్మడమే గాదు మొత్తం శూద్రులను మోసం చేయడమే అవుతుంది. వెంటనే అయన ఈ దేశ ఉత్పత్తి కులాలైన సామజిక రాజకీయ ఆర్థిక వెనుకబాటుకు కారణం ఐన సూద్రులు అతి శూద్రులకు మరీ ముఖ్యంగా మహాత్మా పూలె విగ్రహం సాక్షిగా క్షమాపణ చెప్పాలి. నిన్ను మనిషి చేసి, నీకు చదువు నేర్పి నిన్ను మాత్రమే గాదు మొత్తం దేశం లోని సబ్బండ వర్గాల ప్రజలు ఆత్మ గౌరవం తో బతకమని తన జీవితం త్యాగం చేసి హక్కులు కల్పించిన అంబేద్కర్ ను మర్చిపోయావ్ నేడు ఏ మాత్రం సిగ్గు శరం లేకుండా సనాతన దర్మం రాజ్యాంగం ఒక్కటే అని మాట్లాడుతున్నావంటే నీవు నీకు జన్మనిచ్చిన తల్లీ తండ్రులను అవమానిచ్చినట్లే అనుమానించినట్లే. మనువు చెప్పినట్లు నీవు మీ అమ్మ కు కాకుండా బ్రహ్మ యొక్క పాదాలకు పుట్టినట్లు పరోక్షంగా నీవే ఒప్పుకున్నట్లు. దాని పేరు సనాతన ధర్మం. అ ప్రకారం నీవు నీ కుటుంబం జీవితం మొత్తం బ్రాహ్మణ కులాల కు సేవలు మాత్రమే చేయాలి. చదవడానికి, మాట్లాడటానికి ఓటు వేయడానికి ఎంపీ గా పోటీ చేయడానికి చివరకు నన్ను ప్రశ్నించే అధికారం కూడ నీకు లేదు. ఎందుకంటె మనందరం మిగతా మూడు రకాల వర్ణలకు సేవ చేయడమే సనాతన ధర్మం. కొంచెమైనా మానవత్వం ఉండాలి కాదా మనిషి గా ఒక మనిషికి పుట్టినప్పుడు. నీకే కాదు అ దుర్మార్గపు పార్టీలో ఉన్న ప్రతీ ఒక్కరు జాతి ద్రోహులే అంబేద్కర్ నుమీరు ప్రత్యక్షంగా అవమానం చేస్తున్నారు. ఇది మీ పదవులకోసం మాత్రమే.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్వహించిన స్పీచ్ మారథాన్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వర్‌రావు, జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ సోను, సెక్రటరీ రామచంద్రుడు కె, సెక్రటరీ జనరల్ శ్రీధర్ వీరమల్ల ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఆన్‌లైన్ స్పీచ్ మారథాన్ నిర్వహించారు. ఈ ఈవెంట్ జనవరి 11, 2025న సాయంత్రం 6 గంటల నుండి జనవరి 12, 2025న రాత్రి 7 గంటల వరకు జూమ్ మీటింగ్ ద్వారా జరిగింది మరియు తెలుగు ఇంపాక్ట్ టీవీ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.ప్రత్యేక చొరవలో 100 మంది ప్రముఖ వక్తలు స్వామి వివేకానంద బోధనలు మరియు తత్వశాస్త్రం నుండి ప్రేరణ పొందిన 100 విభిన్న అంశాలపై ప్రసంగాలు చేశారు. ఆత్మవిశ్వాసం, దేశ నిర్మాణం మరియు ఆధ్యాత్మిక మేల్కొలుపుపై గొప్ప నాయకుడి యొక్క కాలాతీత జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం ద్వారా యువతను ప్రేరేపించడం మారథాన్ లక్ష్యం.ఈ కార్యక్రమాన్ని ఎస్పీ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఐపీఎస్ కేజీవీ సరిత ప్రారంభించి యువత సాధికారత కోసం చేస్తున్న కృషిని అభినందించారు. దేశ భవిష్యత్తును రూపొందించడంలో స్వామి వివేకానంద ఆశయాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన ఉస్మానియా యూని వర్సిటీ నుండి రిటైర్డ్ ప్రొఫెసర్ విశ్వనాథం ఈ స్మారకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ జనరల్ శ్రీధర్ వీరమల్ల మాట్లాడుతూ, యువతను దృష్టిలో ఉంచుకుని వివిధ కార్యక్రమాల ద్వారా రాబోయే తరాన్ని తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిబద్ధతను తెలియచేసారు. వీక్షకుల నుండి చురుకైన భాగస్వామ్యంతో ఈవెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రత్యక్ష ప్రసారం వేలాది మంది వీక్షకులను ఆకర్షించింది, ఇది స్వామి వివేకానంద సందేశాన్ని విస్తరించింది.

# కులాల లెక్కల పేరుతో, సంస్థాగత ఎన్నికలను పక్కన పెడుతున్న, సీఎం : ప్రొఫెసర్. యుద్ధవీర్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : కుల గణన పేరుతో రేవంత్ రెడ్డి సంస్థాగత ఎన్నికలను వాయిదా వేసే ఆలోచనలను విరమించు కోవాలని. భారత జాతీయ జనతా పార్టీ, ఓబీసీ సెల్, కన్వీనర్. ప్రొఫెసర్. యుద్ధవీర్ కట్టా. డిమాండ్ చేసారు. సోమవారం. లిబర్టీ లోని, బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రొఫెసర్ మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ, అసలు సమయానికి నివేదికలే ఇవ్వలేని, ఇవ్వకుండా, తెలంగాణ ముఖ్య మంత్రి బీసీ. ఓబీసీ జనగనన పైన సామాజిక వర్గాలకు నమ్మకం లేదని యుద్ధవీర్ సందేహాన్ని వ్యక్తం చేసారు. హైడ్రా పేరుతో కొంత కాలం, గత ప్రభుత్వం పైన కేసుల పేరు తో, అనేకమైన సాకులతో. ప్రజల దృష్టిని మళ్ళిస్తూ. మైండ్ గేమ్ ఆడుతూ, మోసపూ రిత పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి, నేటి వరకూ ఎస్సి, ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు, రుణాల ఊసే లేదని, మాటలతో పాలన ఎంతో కాలం కొనసాగదని ప్రొఫెసర్ హెచ్చరించారు. కులాల గణన పూర్తి అయ్యే వరకు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నిలు జరపడానికి ప్రభుత్వం సిద్ధం అయితే అగ్రకులాలు తప్పా, అన్నీ అణగారిన సామాజిక వర్గాలు భారీ ఎత్తున అగ్రహం వ్యక్తం చేయక తప్పదని యుద్ధవీర్ హెచ్చరించారు. స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లాలనుకుంటే సామాజిక వర్గాల వారీగా సీట్లు కేటాయించాలని, కాదనుకుంటే. అన్నీ కుల సంఘాలతో కలిసి భారీ ఉద్యమం చెపడతామని హెచ్చరించారు.

# వివేకానందుని ఆశయాలను యువత నెరవేర్చాలి..




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద 163 జయంతిని హిమాయత్ నగర్ డివిజన్ లో యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామాన్ గౌడ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివేకానంద ఆశయాలను యువకులు నెరవేర్చారని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, జైస్వాల్, ప్రియరాజ్, శివ, సందీప్, శేఖర్, అనూష, నిజాం, ఆఫ్ సార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ వయసు పెంపు ప్రతిపాదన సరికాదు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఎన్ని డిమాండ్లు వచ్చినా , ఎంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల పదవీ విరమణ వయసు 63 ఏళ్లకు పెంచే ఏమైనా ప్రతిపాదనలను , ప్రయత్నాలను తెలంగాణ ప్రభుత్వము తక్షణం విరమిం చుకోవాలని , అది ప్రభుత్వానికి , పార్టీ కి చెడ్డపేరు తెస్తున్నదని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ ఆళ్ల రామకృష్ణ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.. ఈ మేరకు ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా వివిధ వార్తా ఛానళ్లు ల లో ఉద్యోగ విరమణ పెంపుపై వార్తలు ప్రసారం అవుతున్నాయని , అయినా ప్రభుత్వం నుండి ఎటువంటి ఖండన రాలేదని,గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 ఏళ్లకు పెంచి పెద్ద తప్పు చేసిందని.. దాని ప్రతిఫలంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రములోని లక్షలాది నిరుద్యోగులు ఎంతో కృషి చేశారని , జాబ్ క్యాలండరు కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని ఆయన వివరించారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 63 ఏళ్లకు పెంచి తెలంగాణలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు , విద్యార్థులు ఉద్యమాలు చేపట్టే అవకాశాలు కు ఆస్కారం ఇవ్వవద్దని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార గౌడ్ ను మరియు శ్రీ అద్దంకిదయాకర్ వంటి ప్రముఖకాంగ్రెస్ నాయకుల ను కలిసి అభ్యర్థించారు.ఇప్పటికే ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎన్నో వ్యయ ప్రయాసలు భరిస్తూ ఎన్నో ఏళ్లుగా పరీక్షలకు ప్రిపేర్ అవుతూ, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆళ్ల రామకృష్ణ అన్నారు. ఈ ఇలాంటి తరుణంలో ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టవద్దని విరమణ వయసు పెంచే ప్రతిపాదన లు ఉంటే మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

# సరిలేరు నీకెవ్వరు నీ సేవ అనంతం అనంత్ రెడ్డి

## సంక్రాంతి సందర్భంగా ఇంటింటికి మాంసం పంపిణీ అనంత్ రెడ్డి సొంత నిధులతో

కొండాపూర్ మేజర్ న్యూస్ : పేరు అనంత్ రెడ్డి నీ సేవ అనంతం గుంతపల్లి వాస్తవ్యులు ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో నువ్వు ఆ గ్రామంలో పుట్టడం నీ గ్రామమే కాకుండా కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్నో రకాల సేవలు చేస్తున్న అనంతరెడ్డి వృద్ధులకు చేతి కర్రలతో ప్రారంభమైన మీ సేవ గుంతపల్లి లో ప్రారంభమై కొండాపూర్ మండలం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కూడా విస్తరించి పోయింది ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక సాయం నీ తరపున చేరింది ప్రతి గ్రామంలో రోడ్డులకి ఇరువైపులా విశ్రాంతి కుర్చీలు. కరోనా సమయంలో కూరగాయల పంపిణీ. వ్యవసాయం చేసే రైతులకు పశువులు చనిపోతే వారి ఇంటి వద్దకు వెళ్లి ఆర్థిక సహాయం. వర్షాకాలంలో గొడుగుల పంపిణీ. ప్రైమరీ స్కూల్ నుండి హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ దేవాలయాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం. అంబేద్కర్ శివాజీ విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సాయం. రోగులకు చికిత్స కోసం హాస్పటల్ వద్దకే వెళ్లి ఆర్థిక సాయం. కొండాపూర్ మండల కేంద్రంలో కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాటుచేసి వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి ఆటలను ప్రోత్సహించాడు. పండుగలకు అన్నదాన కార్యక్రమాలు ఆటోలు నడుపుకునే వారికి నెలకు సరిపడా నిత్యావసర సరుకుల పంపిణీ. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం. మహిళా మణులకు చీరల పంపిణీ. ఆశా వర్కర్లకు ఆర్థిక సహాయం. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సేవా కార్యక్రమాలు తన సొంత నిధులతో అనంత్ రెడ్డి సేవ చేయడం పట్ల గుంతపల్లి వాస్తవ్యులతోపాటు మండలంలోని ప్రజలు అభినందిస్తున్నారు. గురువారం గుంతపల్లి గ్రామంలో 400 కుటుంబాలకు సంక్రాంతికి 23 రకాల సరుకులను



ఇంటింటికి తానే స్వయంగా తిరిగి పంపిణీ చేశారు నేడు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇంటింటికి మటన్ టిఫిన్ డబ్బా తో సహా ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నాడు . ఇలా సేవ చేయడం పుస్తకాల్లో చదివాం చరిత్రలో చూశాం కథలు చెప్తే విన్నాం. కానీ లైవ్లో చూడడం కొండాపూర్ మండలం లో ఇదే మొదటిసారి మూడు పదుల వయసులో ఇలా ప్రజలకు తనకు తోచిన సాయం చేయడం ఎంతో గొప్ప విశేషమని దేవుడు అనంత్ రెడ్డికి ఆయురారోగ్యాలు కలుగజేయాలని ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలను మరిన్ని సేవలు చేయాలని మనసారా కోరుకుందాం

# నేటి నుంచి శ్రీరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

## -కనీస సౌకర్యాలు కూడా కరువే

తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ శివారులో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం జాతర ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఇస్లాంపూర్ గ్రామంలో వెలసిన స్వయంభు రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తారు. కనీస సౌకర్యాలకు కూడా కటకట : జాతర ఉత్సవాల్లో పాల్గొనేందుకు చుట్టుపక్క గ్రామాల నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. కానీ కనీస సౌకర్యాలు కూడా ఇక్కడ సరిగా లేవు. ముఖ్యంగా ఆలయ సమీపంలో బాత్రూంలు లేకపోవడంతో మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. కొత్తగా మంజూరైన బాత్రూంలు బేస్ మేంట్ల దశలో ఉన్నాయి. గతంలో నిర్మించిన రెండు బాత్రూంలు ఉన్నప్పటికీ వాటికి డోర్లు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా సాగే జాతర ఉత్సవాల్లో పాల్గొనేందుకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. అందుకు అనుగుణంగా కనీసం టాయిలెట్ల సౌకర్యాలు కూడా కల్పించలేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఆలయ కమిటీ స్పందించి కనీసం తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేసి, ఇబ్బందులు పడకుండా చూడాలని భక్తులు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పుడు నాకు ఆలయ బాధ్యతలు లేవు –





ఈవో శశిధర్ రెడ్డి – కనీస సౌకర్యాలు కల్పించకపోవడం పై ఈవో శశిధర్ రెడ్డి వివరణ కోరగా ఇస్లాంపూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ విధులు ప్రస్తుతం తనకు లేవని ఆయన తెలిపారు. రామాలయం నిర్మాణం వరకే తన విధి అని, ఆ తర్వాత తనకు వేరే ఆలయ నిర్వహణ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఆలయంలో కనీస సౌకర్యాల కల్పించే బాధ్యత ఆలయ కమిటీ చూసుకుంటుందని ఆయన వెల్లడించారు.



# ముదిరాజ్లు ఐక్యమత్యంగా ఉండాలి : సర్వేశ్వర అంబిక శివాచార్య స్వామి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ముదిరాజ్లు ఐక్యమత్యంగా ఉండి సమస్యల సాధనకు పోరాటం చేయాలని దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి సర్వేశ్వర అంబిక శివాచార్య స్వామి అన్నారు. సోమవారం స్థానిక మానిక్ ప్రభు దేవాలయంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల క్రిష్ణతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించిన జోడు నిహారికను, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎన్నికైన శ్రీనివాస్, నాగలక్ష్మి, మానసలను వారు సన్మానించారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పున్నయ్య, రవీందర్, సాయిలు. రమేష్, రాములు, శంకరయ్య, అశోక్, బాగయ్య, మానిక్యం తదితరులున్నారు.

విద్యార్థిని సన్మానిస్తున్న సర్వేశ్వర అంబిక శివాచార్య

కొల్చారం మండలం గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండగ శుభాకాంక్షలు ఎల్లవేళలా పాడిపంట అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంతో ఉండాలని




ప్రతి ఒక్కరు సంక్రాంతి పండగ ను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మకర సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు కొల్చారం మండల బిజెపి సీనియర్ నాయకులు జూలకంటి సంగమేశ్వర్. కొల్చారం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్. కొల్చారం బిజెపి బూత్ అధ్యక్షులు తమ్మలి సంతోష్ కుమార్. మెదక్ జిల్లా ఓ బి సి అధ్యక్షులు చింతల యాదగిరి.

# దుప్పట్ల పంపిణీ





బెజ్జంకి,సూర్యన్యూస్: సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయని ఏఎంసీ డైరెక్టర్ మచ్చ కుమార్ అన్నారు.మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని చీలాపూర్ పల్లి,వడ్డెర కాలనిలోని వృద్ధులతో పాటు,అనంతసాగర్ లోని వృద్ధాశ్రమంలో సుమారు 50 మంది వృద్ధులకు పండ్లు,చలితో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు కుమార్ తెలిపారు.నాయకులు శానగొండ శరత్,జేరిపోతు మధు,అమరాజు నవీన్, సంపంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల బీజేపీ మండల అధ్యక్షులుగా వడ్లకొండ సంజీవులు గౌడ్



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల బిజెపి మండల అధ్యక్షులుగా వడ్లకొండ సంజీవులు గౌడ్ ను నియమించారు చేర్యాల బీజేపీ మండల అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారికి మరియు జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి గారికి మరియు ప్రకాష్ రెడ్డి గారికి మరియు %ఎజశ్రీఅ% రెడ్డి గారికి నాకు సహకరించిన బిజెపి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.నాపై నమ్మకం ఉంచి నన్ను ఇంత స్థాయిలో ఉంచిన బూత్ అధ్యక్షులకు పార్టీని అభివృద్ధి పథం లో నడిపిస్తనని సంజీవులు గౌడ్ తెలిపారు.

## సంక్రాంతి సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్



మద్దూరు/మేజర్ న్యూస్: మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలలో ప్రజలు సంక్రాంతి సంబరాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో తమ సిబ్బందితో కలిసి సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సంక్రాంతి పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని దానితోపాటు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా పాఠశాలలకు సెలవు దినాలు ప్రకటించడంతో పిల్లలు పెద్దలు గ్రామాల్లోకి చేరుకొని పండగ సంబరాలు జరుపుకునే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు వారి కదిలికలను గమనిస్తూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామ సమీపంలో గల చెరువుల కుంటల వద్దకు స్నానాలకు వెళ్లి నీటిలో మునిగిపోయి ప్రాణపాయ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. సంక్రాంతి వేల పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో జాగ్రత్తలు పాటించే విధంగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వాహనాలపై వెళ్లే వాహనదారులు వాహన పత్రాలు దగ్గరలో ఉంచుకోవాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు చూసుకోవాలని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందియాలని సూచించారు. గ్రామాలలో పండగలకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్, గణేష్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గ్రహితులకు ఘనంగా సన్మానం చేసిన

### : రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాకఆర్సీ అక్బర్ పేట- భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య నివాసంలో డి బిఎఫ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఇటీవల ఢిల్లీలో అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్ నేషనల్ సేవా రత్న అవార్డు గ్రహీత కుంభాల రవీందర్ నేషనల్ కార్మిక అవార్డు గ్రహీత సుంకరి యాదగిరి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల బహుజన అభ్యుదయ వాదులకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డి బిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో దళిత బహుజన ఉద్యమాల్లో తమ వంతుగా కీలకపాత్రను పోషించడం ద్వారా వారికి జాతీయస్థాయి అవార్డులు దక్కడం హర్షం వ్యక్తం చేశారు. మహనీయులు ఆశయ సాధన కోసం నిత్యం నిరంతరం పనిచేస్తున్న వ్యక్తులకు ఇలాంటి అవార్డులు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. దళిత గిరిజన బలహీన వర్గాల చైతన్యం చేయడం గ్రామీణ ప్రాంతాల్లో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డులు ఎంపిక చేయడం చాలా సంతోషకరమని అన్నారు. నిత్యం నిరంతరం ప్రజలు వినియోదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్రమ దోబిడికి గురవుతున్న వారికి సంక్షేమం చైతన్యం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారికి అవార్డు రావడం చాలా సంతోషకరమని కొన్ని యాడారు. కార్మికుల కర్షకుల శ్రామికుల విముక్తి కోసం నిత్యం వారి చైతన్యం కోసం కార్మిక సంఘాలు చట్టాలను అమలు పరిచే విధంగా పోరాడుతున్న గుర్తించి కార్మిక రత్న ఈ ప్రాంతానికి రావడం హర్షనీయమని అన్నారు. భవిష్యత్తులో అంబేద్కర్ కలలు కన్న నిజం చేయాలని దుబ్బాక నియోజకవర్గం ప్రజలను కార్యకర్తలను కలిసి ముందుకెళ్లాలని సూచించారు. బహుజన ఫ్రంట్ పి శంకర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వారు ఈరోజు సమావేశంలో అంబేద్కర్ నేషనల్ అవార్డు సేవా రత్న అవార్డు కార్మిక రత్న అవార్డులను గుర్తించి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా సన్మానం చేయడం ఆత్మీయ అభినందన సభ నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అవార్డులు రావడానికి కృషి చేసిన బిఎస్‌పి సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పి ఎస్ సి ఎస్ చైర్మన్ కైలాసం ఎస్సీ ఎస్టీ డివిఎంసి నెంబర్ దుబ్బరాజం స్థానిక గ్రామ సర్పంచి తాజా మాజీ స్వరూప బుచ్చయ్య మిరుదొడ్డి తాజా మాజీ జెడ్పిటిసి సుకూరి లక్ష్మి లింగం మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు పోలీస్ రాజన్న. మాజీ ఎంపీపీ పద్మ శ్రీరాములు.మాజీ సర్పంచుల అధ్యక్షులు జీడిపల్లి రవి దుర్గా రెడ్డి నక్క రాములు ఖాజీపురం మాజీ ఎంపీటీసీ లింగాల పరుశరాములు బండమీది మల్లయ్య గాయకులు డి బి ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాష్ సంజీవులు సిద్ధిరాములు సిద్ధిని రాజా మల్లయ్య కంజుమర్ ఫోరం జిల్లా కార్యదర్శి ఆస పెద్ద ముత్యం నిజాంపేట ఉప సర్పంచ్ కొమ్మాట బాబు జీడిపల్లి కిషన్ సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకందేలా చూస్తాం

**-ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ఘన సన్మానం**

**-ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్**



చిన్నకోడూరు, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని నిజమైన అర్హులకే అందేలా చూస్తామని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండపాక విజయకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం,ఇందిరమ్మ కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన మీసం మహేందర్ తో కలిసి మాట్లాడారు... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలను,నిజమైన అర్హులను పక్కన పెట్టి..ప్రభుత్వ పథకాలను అనర్హులకు బీఆర్ఎస్ కార్యకర్తలకు పంచి పెట్టారన్నారు. గత ప్రభుత్వం పథకాలు పక్కదారి పట్టించి పేద ప్రజలను మోసం చేసినట్లు నేటి ప్రజా పాలన ప్రభుత్వంలో జరగదన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అనర్హులకు కాకుండా నిజమైనా అర్హులకు అందేలా చూడాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణబద్దులై పని చేయాలనీ దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు యూసుఫ్, కోలన్ గణేష్ నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి, కొమ్ము ఎల్లయ్య, రాజవర్ధన్ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజి రెడ్డి,ఎల్లారెడ్డి, శేషు, నాగరాజు, మల్లేశం, రాకేష్, రాజు,దేవరాయ శేఖర్, నక్క రాజు, భాస్కర్, లక్ష్మి పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండల ప్రజలకు బోగీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు సంక్రాంతి పండుగ ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని తులాతూగి ఆయా రంగాల్లో శ్రేయస్సు వారు ఆకాంక్షించారు సంక్రాంతి పండుగ మన సాంప్రదాయాలకు సంస్కృతి ప్రతికని ఈ పండుగ అందరిలో స్నేహభావం సంతోషం శ్రేయస్సు తీసుకురావాలని మండల మార్కెట్ కమిటీ మాజీ ఏసయ్య తెలిపారు పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రజలకు కోరారు

## ఆత్మరక్షణ కోసం కరాటే అందరికీ అవసరం

### : కరాటే మాస్టర్ బూరని శ్రీకాంత్

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పట్టణం లోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్ లో సోమవారం యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో దుబ్బాక మండలం నుండి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా 20 మంది సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ విద్యార్థులు విజేతలుగా గెలిచి సర్టిఫికెట్స్ బెల్ట్స్ సొంతం చేసుకున్నారు. బ్లూ బెల్ట్ మనశ్విన్ లోకేష్ గ్రీన్ బెల్ట్ శ్రీహన్స్ ఆరంజ్ బెల్ట్స్ నిశాల్ హర్షవర్ధన్ ఐశ్వర్య శ్రీనిధి శర్వాణి ఎల్లో బెల్ట్స్ మనస్విత భవ్య శ్రీ, చరణ్, అక్షయ శ్రీ హర్ష, విహాన్ అర్చన రిషిక్,అక్షిత అర్చన సాధించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ప్రస్తుత సమాజంలో మహిళలకు ఆత్మరక్షణ విద్య కరాటే ఎంతో అవసరమని మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ధనుర్మాసం పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం గోదా రంగనాయక స్వామి కళ్యాణం,వేద పండితులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకళ్యాణము వంశపార్యపరంగా మిట్టదొడ్డి రామ్మోహన్ రావు,దంపతులు వారి కుటుంబ సభ్యులు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవార్లను స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు నరహరదేశులు, వెంకటరమణాదేశకులు,తిరుమల సంపత్ చారి,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## చైనా మాంజా అమ్మితే క్రిమినల్ చర్యలు



పెద్ద శంకరం పేట మేజర్ న్యూస్ : మండలంలో ఎక్కడైనా చైనా మాంజ అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్థానిక ఎస్ ఐ శంకర్ హెచ్చరించారు. సోమవారం నాడు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన పట్టణం లోని పలు దుకాణాలు తనిఖీ చేసి చైనా మాంజ, నైలాన్ మాంజ అమ్మే విషయాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అందరూ సుఖ శాంతులతో జరుపుకొవాలని అన్నారు. ఎక్కడ కూడా పతంగుల కూ చైనా మాంజ వాడకూడదని అన్నారు. దీని వల్ల మనుషులకే కాకుండా పక్షులకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ఎక్కడ ఈ మాంజ అమ్మినా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమములో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## వైభవంగా వీరభద్రుడి కల్యాణం

- కోరిన కోర్కెలు తీర్చుకున్న భక్తులు.
- సందడిగా జాతరకు పరిసరాలు.
- గుడి చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన.

కోహెడ మేజర్ న్యూస్: మండలంలోని సముద్రాల గ్రామంలో సోమవారం వీరభద్రస్వామి కల్యాణోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారికి ఆలయ కమిటీ అధ్యక్షులు దున్నపోతుల పరుశరాములు పట్టు వస్త్రాలను తీసుకురాగా,కరీంనగర్ కి చెందిన గౌరిశెట్టి సత్యనారయణ పుస్తె, మట్టెలను తీసుకు వచ్చారు. అనంతరం పండితులు ముత్యాల తలంబ్రాలు,వేద మంత్రాల మధ్య వీరభద్రస్వామి కల్యాణం నిర్వహించారు. ఆలయంలో వాహన పూజ,బండ్లు తిరుగుట, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కల్యాణ మహెూత్సవానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, వివిధ పార్టీల మండల అధ్యక్షులు,మండల నాయకులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కృప ప్రజలపై ఉండాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి



పాడి పంటలతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. కల్యాణానికి వచ్చిన వారికి అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. అలాగే ఆలయ గోపురం నిర్మాణం కోసం గతంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ రూ. 5 లక్షలు విరాళంగా ప్రకటించారు. గతంలో ఆలయ అభివృ



ద్ధికి రూ. 2 లక్షల నిధులను ఇచ్చారు. కార్యక్రమంలో అర్చకులు శాంతయ్య స్వామి, ప్రవీణ్, రాజేందర్, ప్రశాంత్, వీరస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ పర్శరాములు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కబడ్డీ విజేత కొండాపూర్ ఏ జట్టు




మునిపల్లి, మేజర్ న్యూస్ బీ మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్లో కొండాపూర్-ఏ జట్టు విజేతగా నిలిచిందని మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మునిపల్లి ప్రమోద్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మునిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ యువకులు క్రీడలపై దృష్టి ఉంచాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి పెంచెకోవాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం నూతన స్నేహ బంధం ఏర్పడుతుందన్నారు. జిల్లా స్థాయి టోర్నమెంట్లో విజేతగా నిలిచిన (కొండాపూర్-ఏ) జట్టుకు మునిపల్లి ప్రమోద్ కుమార్ రు. 20వేలు నగదు బహుమతిని స్పాన్సర్ గా అందించగా,జిల్లా స్థాయి టోర్నమెంట్లో ద్వితీయ స్థానం సాధించిన (కొండాపూర్- బీ) జట్టుకు గోపులారం గ్రామానికి చెందిన డిజే చిన్న నగదు బహుమతి రూ. 10వేలను స్పాన్సర్ గా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పీఈటీలు ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## గాలిపటాలు ఎగరవేస్తూ చిన్నారుల హల్చల్



జిన్నారం మేజర్ న్యూస్:సంక్రాంతి పండుగ సంబరాలు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం భోగి వేడుకలతో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. ఈ సందర్భంగా వివిధ రంగురంగుల గాలిపటాలను ఎగరవేసేందుకు పిల్లలు ఆసక్తి కనబరిచారు. చిన్నారులు షణ్ముఖ్, రెహాన్ష్, రాహుల్, సూరి గాలిపటాలు ఎగురవేస్తూ కేరింతలు కొడుతూ సంబరపడ్డారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి - రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి




సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి అన్నారు. సోమవారం రూరల్ మండల పరిధిలోని బండచర్లపల్లి గ్రామంలో పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రిపుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని అన్నారు. వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్క టు విల్లర్ వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పతంగులకు చైనా మాంజ ఉపయోగించరాదు : వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సోమవారం రోజున వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవ రావు పతంగుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరమని అన్నారు. రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు గతంలో జరిగినట్లు గుర్తు చేశారు. పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వెంటనే వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ పరిసర ప్రాంతాల్లో హెచ్చరికల ఫ్లెక్సీలను ఏర్పాట్లు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కొండ పోచమ్మ సాగర్ లో ప్రమాదవశాత్తు ఐదుగురు యువకులు మరణించిన ఘటన భాగంగా పోలీస్ కమిషనర్ బి.అనురాధ ఆదేశాల మేరకు కుకునూరుపల్లి మండల పరిధిలోని మల్లన్నసాగర్ పరిసర ప్రాంతాల్లో హెచ్చరికల ఫ్లెక్సీలను ఎస్ఐ. శ్రీనివాస్ సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మల్లన్న సాగర్ జలాశయం వద్ద సెల్ఫీల కోసం వెళ్ళవద్దని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి జలాశయాల వెళ్ళవద్దు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే -వాలీబాల్ టౌర్నమెంట్ ప్రారంభించిన మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్

రేగోడు మేజర్ న్యూస్: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే అని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. సోమవారం రేగోడు మండలం టి. లింగంపల్లిలో మాజీ సర్పంచ్ కీర్తిశేషులు బగిలి హనుమప్ప స్మారకార్థం ఆయన కుమారుడు బగిలి శ్రీనివాస్ నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ కు డి. ఎస్. పి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం శారీరిక దృఢత్వం ఉంటుందని, క్రీడలతో యువత ప్రతిభ బయటకు వస్తుందని డీఎస్పీ అన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ లో26 జట్లు పాల్గొనడం జరిగిందని నిర్వాహకులు బగిలి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పోచయ్య, శ్రీశైలం, విజయ్ కుమార్, డాక్టర్ అక్బర్ అలీ, సామాజిక సేవకులు జర్నలిస్ట్ సంతోష్ రావు, గ్రామస్తులు ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అంగ రంగ వైభవంగా ముగ్గుల పోటీ

## - ప్రధాన కార్యదర్శి గిర్మాపురం భాస్కర్ చారి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ;సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం లో సంక్రాంతి రంగవల్లి పోటీలు నిర్వహించడం జరిగింది విశ్వకర్మ మహిళామణులు 65 మంది ఈ యొక్క పోటీలో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్ గోపాల్పేట్ డివిజన్ సంబంధించిన కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. మొదటి బహుమతి గట్టు జోష్ణ ఐదువేల రూపాయలు రెండవ బహుమతి పులిగిల్ల లక్ష్మి 3000 రూపాయలు మూడో బహుమతి గట్టు పద్మిని 2000 రూపాయలు ఇంకా మిగతా ముగ్గులకి 500 రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. మిగతా పాల్గొన్న మహిళా మణులకు గిఫ్ట్ ప్యాక్ లు ఇవ్వడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షుడు గోపాలవురం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గిర్మావురం భాస్కరాచారి ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి కోశాధికారి బోనాల శ్రీనివాస్ సాంఘిక సంక్షేమ చైర్మన్ బోరంపేట వీరాచారి గారు మరి కార్యవర్గం పాల్గొనడం జరిగింది

## జన హృదయ నేత గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ ద్వితీయ వర్ధంతి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జన హృదయ నేత గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ రెండవ వర్ధంతి వేడుకలు సోమవారం గుడిమల్కాపూర్ తాళ్ళగడ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో వర్ధంతి వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ వేడుకలను బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు,దేవర కరుణాకర్ కుమారుడు దేవర వంశీ పాల్గొని దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్లు అందజేశారు. అనంతరం దేవర వంశీ మాట్లాడుతూ తన నాన్నగారు ప్రజా







సేవ,దేశభక్తి,జాతీయవాదంకోసం తన జీవితాన్ని అంకితం చేశారని,ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతినిధిగా తుదిశ్వాసవరకు ప్రజా సేవయే పరమావధిగా భావించి, రాజకీయంగా,సామాజికంగా,ఆర్థికంగా తనవంతు సేవలు అందించి, భావితరాల నాయకులకు ఎంతో మార్గద ర్శకంగా నిలిచార న్నారు. గతంలో మెహిదీపట్నం డివిజన్ కార్పొరేటర్‌గా, నేడు గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్‌గా తన నాన్నగారు డివిజన్ ప్రజలకు అందించిన సేవలు వర్ణించ చలేనివని, పేద,మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి, అధ్యాత్మిక ,ధార్మిక కార్యక్రమా ల్లోనేగాక, సామాజిక సేవా కార్యక్రమాల్ల ఓ ఎప్పటికి ముందుండి సేవలు అందించి, స్థానిక ప్రజల ఆదరణను చూరగొన్నారని ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు గుడిమల్కాపూర్ డివిజ న్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమా ల్లోకూడ దేవర కుటుంబీకులు పాల్గొని, దేవర కరుణాకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం బి.జె.పి.,పార్టీ అనుబంధ సంస్థల నేతలు,పార్టీ కార్యకర్తలు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ మాజీ అధ్యక్షులు దేవి శంకర్ రాగూర్ ఆధ్వర్యంలో కువర్జీగూడలోకూడ దేవర కరుణాకర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు చిన్నారులకు సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి. కిసాన్ మోర్చా కన్వీనర్ గోదా లక్ష్మీకాంత్ యాదవ్,ఆశ్విన్ మోడి తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు భారీగా తరలివచ్చిన సందర్శకులు

## కిటకిటలాడిన ఎగ్జిబిషన్ స్టాళ్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి ఎగ్జిబిషన్‌లో నిర్వహిస్తున్న 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు సోమవారం వేలాదిగా సందర్శకులు తరలిరావడంతో,ఎగ్జిబిషన్ ప్రాంగణాలన్ని సందర్శకులతో రద్దీగా దర్శనమిచ్చాయి. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ సొసైటీ, లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసులు తమవంతు పూర్తి సహకారం అందించి, సందర్శకులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.







## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

### జీడి.బాలచందర్ గౌడ్, బీజేపీ జిల్లా కో- కోశాధికారి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆనందానికి నాంది పలకాలని బీజేపీ జిల్లా కో- కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్ అన్నారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి కుటుంబ ంలో ఆనందం, ప్రేమ వెల్లివిరి యాలని ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత, ఎంపీ ఈటెల రాజేందర్ కు , ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రజలకు, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. భోగభా గ్యాలతో, సిరి సంపదలతో సంక్రాంతి కనువిందుగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లు లు, బసవన్నల ఆటపాటల తో చిన్నారుల చిరునవ్వులు, పిండి వంటల గుమగుమలు, బంధుమిత్రుల సందళ్ళు, సంక్రాంతి సంబురా లని ఆనం దోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆయన కోరారు.



ఆల్వాల్ సర్కిల్ లో ఎలామినేటెడ్ జి. వి. పి. ల వద్ద కూరగాయల వ్యర్థాలతో ముగ్గులు వేయడం జరిగింది కూరగాయల ద్వారా రీసైక్లింగ్ ఉపయోగం చేయాలి అని విధానం పై రంగోలి ద్వారా చూపించడము జరిగింది ఈ ప్రోగ్రామ్ లో ఎస్. ఎఫ్. ఏ., లు వెంకటేష్ విష్ణు భాస్కర్ మల్లేష్ కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ ఎం.పి. మందా జగన్నాథం పార్థివ దేహానికి నివాళులు

### అర్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్-జూపల్లి కృష్ణారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాజీ ఎం.పి. మందా జగన్నాథం అంత్యక్రియలు సోమవారం సైదాబాద్‌లోని దోభీఘాట్‌లోగల శ్మశాన వాటికలో ప్రభుత్వ అధికా రిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావులు పాల్గొని మాజీ ఎం.పి. మం దా జగన్నాథం పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## బాస్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన-అన్నదాన కమిటీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి అనుబంధ సంస్థలయిన హెల్ప్ ఏ నీడ్ ద్వారా 41 రోజులపాటు రోజుకు సుమారు 300 మందికిపైగా అయ్యప్పభక్తులకు అన్నదాన కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిందని బాస్ అన్నదాన సబ్ కమిటీ ప్రతినిధులు ఎన్. జగదీష్,కె. రాజు, ఎం. శ్రీనివాస్, నర్సింగ్‌లు పేర్కొన్నారు. సోమవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 41రోజులపాటు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రాకేష్, కోశాధికారి సి.ఏ. అనిల్ నాయర్,కె.రాజేశ్వర్‌రావుల సంపూర్ణ మద్దతుతో కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు విజయేందర్‌రెడ్డి,న ర్సింగ్ పటేల్,కృష్ణ, వై. ఆశోక్‌కుమార్,ఎం. శ్రీనివాస్,ఎన్. నర్సింగ్,కె. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు

## రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మీరు ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు?

: మాజీ మంత్రి హరీష్ రావు



కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు. 90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం.బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి. మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మంటారా? మీ ప్రగతి భవన్ కి రమ్మంటారా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమ? భోగ భాగ్యాలను అందించే భోగి పండుగ, కొత్త కాంతులను తెచ్చే సంక్రాంతి పండుగ, కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ అడుగడుగునా రైతులను దగా చేస్తున్నది. మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ప్రభుత్వ చేతలు మాత్రం గడప దాటడం లేదు.

మహబూబ్ నగర్ జిల్లాలో రైతు విజయోత్సవాలలో 2750 కోట్లు రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి విడుదల చేశారు. రెండు నెలల కిందట రైతు రుణమాఫీ కోసం ఇచ్చిన చెక్కు ఇప్పటివరకు ఇంకా సంగారెడ్డి రైతులకు చేరలేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకే దిక్కు లేకపోతే ఎలా?నవంబర్ 30న ముఖ్యమంత్రి చెక్కిస్తే ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదు. ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి అయినంక కూడా డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి గారు?రైతులను ప్రజలను మోసం చేయడమే మీ లక్ష్యం.

మీరు ఇచ్చిన చెక్కుకు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు? అందరికీ రుణమాఫీ అని కొందరికి మాత్రమే చేశారు. రెండు లక్షల పైన రుణమున్న రైతులు ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం ఆ పైన ఉన్న అప్పును కట్టారు.ఇంకా వారికి రుణమాఫీ కాలేదు.

పంటల బీమా విషయంలో కూడా రైతులను దగా చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మోసం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఉపాధి హామీ కూలీలను కూడా దగా చేస్తున్నారు.

అడుగడుగునా రైతులను మోసం చేస్తూ రైతు వ్యతిరేక ప్రభుత్వమని వారు చెప్పకనే చెప్తున్నారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం. ఎన్నికల్లో రైతులకు అరిచేతిలో వైకుంఠం చూపించి ఎన్నికల తర్వాత మొండి చేయి చూపిస్తున్నాడు రేవంత్ రెడ్డి. సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళుతున్న అన్నదమ్ములకు, అక్క చెల్లెలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. పోయినసారి ఎన్నికల ముందు మీరందరూ ఊర్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. మనమందరం వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళం . మీరు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు రైతులకు రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాన్ని గ్రహించండి. రుణమాఫీ కానీ రైతుల బాధలు అడిగి తెలుసుకోండి, బోనస్ విషయంలో రైతులను ఎలా మోసం చేశారో అడగండి. రైతు భరోసా ఎగ్గొట్టిండు అన్న విషయాన్ని తెలుసుకోండి. రైతులతో మాట్లాడి చర్చించి ఈ వాస్తవాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను. రైతు భరోసా 15000 చేస్తామని చెప్పి మోసం. వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలు అని చెప్పి మోసం. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి మోసం. పంటలకు బీమా అని చెప్పి మోసం. రైతు రుణమాఫీ అందరికీ చేస్తామని మోసం.

రైతులందరం కలిస్తే ప్రభుత్వం మెడ వంచి ఈ పథకాలన్నీ అమలు చేసుకోవచ్చు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకు నెలకు ₹1000 చొప్పున సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పారు.

వ్యవసాయ కూలీలను గుర్తించేది ఎలా? మన రాష్ట్రంలో 50 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒక్క సెంటు భూమి ఉన్న మీరు కూలి కాదు అని చెబుతున్నది. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు నువ్వు పని చేసి ఉంటేనే కూలిగా గుర్తిస్తారు అంట. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది.

రైతు భరోసా పథకం కింద ఒక పంటకు 6000 ఇస్తామన్నారు. ఐదుగుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి 1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద 12000 ఇవ్వం అంటున్నాడు సీఎం.ముఖ్యంగా దళితులు గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వము అని అంటున్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది 1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. 10 గుంటలు ఉన్న రైతు విషయంలో ఇదే రైతు భరోసా కింద వచ్చేది 3000, నష్టపోయేది 12,000. 30 గుంటల భూమి ఉన్న రైతుకు రైతు భరోసా కింద వచ్చేది 9000 నష్టపోయేది 12000. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. ఇందులో ఎక్కువ శాతం దళితులు, గిరిజనులు,బీసీలు మాత్రమే ఉన్నారు. దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా?కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయి?కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు. 90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మెడ మీద తలకాయ ఉన్నవాళ్లు చేసే పనా ఇది?పొద్దున లేస్తే మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం. పథకం అమలు చేసే సత్తా లేనప్పుడు తప్పు చేశామని ఒప్పుకోవాలి.

చివరికి వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు.

కష్టపడి చెమటోడ్చి బతికే వ్యవసాయ కూలీలను మోసం చేయడం దుర్మార్గం. రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రామ సభల్లో రైతుకూలీలు ప్రభుత్వంపై తిరగబడతారు అని హెచ్చరిస్తున్నాం. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు గోబెల్స్ ను మించిపోతున్నారు.. అప్పుల విషయంలో అబద్ధాలు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17వేల కోట్లు మాత్రమే. నిన్న నాగర్ కర్నూల్ లో భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కాలేదు అని, ఒక ఎకరాకు కూడా నీళు ఇవ్వలేదు అని అబద్ధాలు మాట్లాడాడు. నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో 4000 కోట్లు ఖర్చుపెట్టి ఆరు లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు అందించాం. ఒక ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు అని అంటే ఆరున్నర లక్షల ఎకరాలు నీళ్లు అందుతున్న రైతులు ఏమనుకోవాలి భట్టి గారు?

మీ హయాంలో పడావు బడ్డ భూములకు నీళ్లు ఇచ్చాం.

తుమ్మిళ్ల లిఫ్ట్ పెట్టి 40,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.

చెక్ డ్యాములు, చెరువులు బాగు చేసి నెట్టెంపాడు,బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.మీ విశ్వసనీయత మీరే తగ్గించుకున్న వారు అవుతారు భట్టి గారు. ప్రజల్లో గౌరవం కోల్పోతారు. బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి. మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మంటారా? మీ ప్రగతి భవన్ కి రమ్మంటారా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమ అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్. మాణిక్ రావు. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియ

## - రాత్రుల్లో అక్రమం మట్టి తరలింపు

### - అసైన్మెంట్ భూముల్లో మైనింగ్ అనుమతులు





కొండాపూర్ మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని మునిదేవుని పల్లి. గుంతపల్లి .గొల్లపల్లి . తెర్ పోల్. కొండాపూర్. గ్రామాల రెవెన్యూ పరిధిలో నిత్యం అక్రమంగా రాత్రుల్లో మట్టిని తరలిస్తున్నారు. ఇవన్నీ తెలిసిన రెవెన్యూ మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మునిదేవుని పల్లి గొల్లపల్లి శివారులో అసైన్మెంట్ భూములకు మైనింగ్ పర్మిషన్లు రెవెన్యూ మైనింగ్ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం మట్టి తరలింపులు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా రాత్రుల్లో అధిక లోడుతో పరిశ్రమలకు వెంచర్లకు మట్టిని తరలిస్తున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు అనుమతి ఇచ్చిన దానికంటే ఎక్కువ మట్టిని తరలిస్తున్న అధికారులు మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటో వారికే తెలియాలి కనీసం రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారులు ఎవరైనా మైనింగ్ అనుమతి కోసం అర్జీ పెట్టుకుంటే వెళ్లి స్థలాన్ని పరిశీలించకుండానే అనుమతులు ఇచ్చేస్తున్నారు మైనింగ్ అనుమతిని ఆసరాగా చేసుకుని విచ్చలవిడిగా రాత్రుల్లో ఏదేచ్ఛగా వేల ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నరు. అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు తెలిసిన తెలియనట్లు వ్యవహరించడం వెనుక అంతర్యమేమిటో వారికే తెలియాలి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ మట్టి తరలింపు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా గోదా రంగనాధుల కళ్యాణోత్సవం

కోహెడ మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మరియు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి హరిహర క్షేత్రం లో సోమవారం రోజున గోదాదేవి రంగనాథల కళ్యాణోత్సవం అర్చక నిర్వహకులు డా.కోహెడ ప్రసాదరావు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా వైభవంగాను నిర్వహించారు.ప్రతి సంవత్సరం ధనుర్మాసము ప్రారంభం నుండి ఆలయములో కలశస్థాపన చేసి తిరుప్పావై పాశుర పఠనం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని డిసెంబర్ 16న ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.నిత్యం వేకువజామనే పూజా కార్యక్రమాలతో నెల రోజులపాటు స్వామి వారి ఆలయంలో తిరుప్పావై పాశుర పారాయణము జరిపిన తర్వాత భోగి పండుగ రోజు గోదాదేవి రంగనాథల కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీ లో భాగంగా ఈరోజు శ్రీ గోదా రంగనాదుల కళ్యాణం నిర్వహించామని తెలిపారు.దీనిలో భాగంగా సోమవారం భోగి పండుగ పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం ఉత్సవాన్ని వైభవంగా,కన్నుల పండుగ ను నిర్వహించగా భక్తజనంతో గోదా రంగనాదుల నామస్మరణతో పులకించిపోయారు.వివాహము కానీ అమ్మాయిలు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొంటే సంవత్సరములుగా చక్కటి వరుడు లభించి త్వరగా వివాహం జరిగి తీరుతుందని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం.అలాగే సంతానం లేని వారికి సంతాన సౌఖ్యము,విద్యా వ్యాపారాలలో అభివృద్ధి వంటి



అనేక కోరికలను తీర్చే ఇలవేల్పుగా ఈ గోదా రంగనాథలను కొలవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.సోమవారం జరిగే శ్రీ గోదా రంగనాథ కళ్యాణం ఉత్సవంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అర్చకలతోపాటు తాము నిత్యం ఇంట్లో పూజించిన గోదా రంగనాయకుల ప్రతిమ విగ్రహాలకు కళ్యాణోత్సవాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, పేర్యాల చొక్కా రావు, ప్రభాకర్ రెడ్డి,గొట్లమిట్ట మాజీ సర్పంచ్ చంద్రయ్యలతోపాటు అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.